# ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడి



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మనోహర్



గువ్వలపై జరిగిన దాడిని ఖండిస్తూ మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- **ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై దాడికి నిరసన**
- **జిల్లా వ్యాప్తంగా ఖండనలు, వంశీకృష్ణ దిష్టిబొమ్మ దహనం**

అచ్చంపేట రూరల్, నవంబర్ 13: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ స్వయంగా దాడి చేసి గాయపర్చడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య అని రైతుబంధు సమితి జిలా అధ్యక్షుడు పోకల మనోహర్ అన్నారు. ఆదివారం దాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గువ్వల నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం గువ్వల పై వ్యక్తిగత దాడికి కాంగ్రెస్ గూండాలు తెగబడ్డారని, నియోజకవర్గంలో దాడులు, దౌర్జన్యాలు చేసి గెలవాలని చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, బీఆర్ ఎస్ బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్, నాయకులు అమీనోద్దీన్, తులసీరాం, జబ్బునర్సయ్య, లోక్యానాయక్, పరమేశ్, పాపిశెట్టి నరేశ్, హుస్సేన్ పాల్గొన్నారు.

**పిరికి పంద చర్య..**

ఉప్పునుంతల, నవంబర్ 13: అచ్చంపేట పట్టణంలో శనివారం ప్రచారం ముగించుకొని ఇంటికి వెళ్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రయాణిస్తున్న కారును అడ్డగించి అతనిపై రాళ్లదాడి చేయడం పిరికిపంద చర్యగా బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఉప్పునుంతలలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఓడి పోతున్నమన్న భయంతో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ పోలీసులను కూడా లెక్క చేయకుండా కారును ఆపి రాళ్లతో దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎమ్మెల్యే పరిస్థితి ఇలా ఉంటే సాధారణ కార్యకర్తల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. మూల్యం చెల్లించుకోక తప్పదని, ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ భూపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు రవిందర్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బాలునాయక్, పర్వతాలు, శ్రీను, తిర్పతయ్య, సుధాకర్, మల్లయ్య, రాజు, గోపాల్ ఉన్నారు.

# గొడవలు సృష్టించేందుకే దాడి



చారకొండలో కాంగ్రెస్ అభ్యర్థి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చారకొండ, నవంబర్ 13 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ అర్ధరాత్రి దాడి చేయడం పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ జిల్లా నేత యాతంశ్రీనివాస్ అన్నారు. విప్ గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి నిరసనగా వంశీకృష్ణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వ లేక దాడులు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి దాడులు చేసే సంస్కృతి కాదని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు దగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్, సింగిల్ విండో డైరెక్టర్లు యాదగిరిగౌడ్, కొండల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈదమయ్య, నాయకులు పర్వతాలు, చండీశ్వర్‌గౌడ్, మల్లికార్జున్, ఈదమయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఓటమి భయంతోనే...**

అమ్రాబాద్, నవంబర్ 13: వచ్చే ఎన్నికల్లో ఓటమి తథ్యమని భావించిన కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే దాడులు చేస్తున్నారని అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం విమర్శించారు. శనివారం రాత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పై కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ రాళ్లతో దాడి చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పదర మండల కేంద్రంలో రోడ్లపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని జై కేసీఆర్, జై జీబీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

**లింగాలలో నిరసన..**

లింగాల, నవంబర్ 13: రానున్న ఓటమిని జీర్ణించుకోలేక ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడి భౌతిక దాడులు చేస్తున్నారని సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని లింగాల, అంబట్‌పల్లిలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆగడాలు రోజురోజుకూ ఎక్కువయ్యాయన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కేటీ తిరుపతయ్య, సర్పంచులు రవిశంకర్, కోనేటి తిరుపతయ్య, నాయకులు ఎల్లేశ్, మల్లేశ్, నాగయ్య, మన్సూర్, రాజేశ్ పాల్గొన్నారు.

**బల్మూరులో శవయాత్ర**

బల్మూరు, నవంబర్ 13: అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుపై దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దిష్టిబొమ్మకు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం గోదల్, తుమ్మెన్‌పేట, పోలిశెట్టిపల్లి, రామాజిపల్లి గ్రామాల్లో శవయాత్ర నిర్వహించి, దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులు మానుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. ఎమ్మెల్యే గువ్వలపై దాడిని ఎంపీపీ అరుణ, విండో చైర్మన్ నర్సయ్య, జెడ్పీటీసీ లక్ష్మి, సర్పంచులు,ఎంపీటీసీలు , నాయకులు గోపాల్‌నాయక్, చుక్కారెడ్డి, కరుణాకర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, నాగయ్య, ప్రేమ్‌రావు, రాజేందర్ గౌడ్, అశోక్‌రావు, బాలస్వామి, నాగేశ్వర్‌రావు ఖండించారు.

వంగూరు, నవంబర్ 13: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ దిష్టిబొమ్మకు శవయాత్ర, అనంతరం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. వంశీకృష్ణపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ హామీద్, నాయకులు ఆనంద్‌రెడ్డి, పుల్లయ్య, అంజీ, చంద్రమౌళి, యుగెందర్‌రావ్, చినబాబు, లక్ష్మన్, సాయన్న, రేణయ్యగౌడ్, దేవేందర్‌రావ్, నర్సింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్రాబాద్: కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లింగాలలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



వంగూరులో వంశీకృష్ణ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గువ్వల గెలుపు తథ్యం

అమ్రాబాద్, నవంబర్ 13: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సోమవారం అమ్రాబాద్, పదర మండలాల్లోని అమ్రాబాద్, పదర, ఉడిమిళ్ల, మద్దిమడుగు తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజల ఆదరణ, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, ముచ్చటగా మూడోసారి గువ్వల గెలుపు తథ్యమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్, జగన్, ముత్యాలు, శ్రీను, ఎల్లయ్య, రాజు, వెంకటయ్య, జాకీర్ యువకులు పాల్గొన్నారు.

## నేడు గువ్వల ఎన్నికల ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ విజేందర్‌గౌడ్

చారకొండ, నవంబర్ 13: ఎన్నికల ప్రచారంలో భాగంగా విప్ గువ్వల బాలరాజు మంగళవారం మండలంలోని సిరుసనగండ్ల, రామచంద్రాపూరం, శాంతిగూడెం, అగ్రహారంతండా, గైరాన్‌తండా, మర్రిపల్లి, చారకొండ, తుర్కలపల్లి, కమాల్‌పూర్, సారంబండతండా, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని చారకొండ సర్పంచ్ విజేందర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గజ్జెయాదయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, డైరెక్టర్లు యాదగిరిగౌడ్, కొండల్‌గౌడ్, బీఆర్ఎస్ నేత యాతం శ్రీనివాస్, యువ నేతలు నవీన్‌గౌడ్, మహేశ్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## వీధిరౌడీలా ప్రవర్తిస్తున్న వంశీకృష్ణ



వంగూరులో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

వంగూరు, నవంబర్ 13: ఓటమి భయంతో భౌతిక దాడులకు దిగుతున్న కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ వీధిరౌడీలా ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు వంగూరులో విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హాజరైన సభ, విప్ గువ్వల నామినేషన్ వేసిన రోజు వచ్చిన జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేని కాంగ్రేస్ ఎమ్మెల్యే గువ్వలపై భౌతిక దాడికి దిగడం వారి ఓటమికి నిదర్శనమన్నారు. అచ్చంపేటలో ప్రజల అభిమానం లేక నాలుగుసార్లు ఓడిపోయి, మతిభ్రమించి వీధి రౌడీడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎన్ని కుట్రలకు పాల్పడినా అచ్చంపేటలో విప్ గువ్వల 50వేల మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు ఆనంద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాజరంగారావ్, నర్సింహారెడ్డి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే గులాబీ జెండా

బల్మూరు, నవంబర్13: అభివృద్ధి అంటేనే గూలాబీ జెండా అని, అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గెలుపే లక్ష్యంగా మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. సోమ, ఆదివారం మండలంలోని రాంనగర్‌కాలనీ, అనంతవరం, రామాజీపల్లి, మహదేవపూర్, బల్మూరు, తోడెలగడ్డ, పోలిశెట్టిపల్లి, గట్టుతుమ్మెన్, కొండనాగుల, తుమ్మెన్‌పేట, లక్ష్మీపల్లి, జినుకుంట తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆలయాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ లక్ష్మి, విండోచైర్మన్ నర్సయ్య, సర్పంచులు తిరుపతిరావు, అంజనమ్మ, శివశంకర్, సహదేవు, శ్రీరాంనాయక్, ఎంపీటీసీలు సురేందర్‌రావు, అంకులయ్య, ఆంజనేయులు, లక్ష్మీదేవమ్మ, అనిత పాల్గొన్నారు.